# భయమెందుకే చిట్టి....?

-సుగుణ

"గ్రాండ్ మా!"

"ఊ!"

"నీకు పప్పా ఒక్కడేనా కొడుకూ?"

"ఇంకోడున్నాడు కదే!"

"ఎవరూ, అప్పూనా?"

"ఏంటే నువ్వే నా పొట్ట కోసి డెలివర్ చేసినట్లూ? అప్పూ చిన్నాన్న అనలేవూ? పోనీ మీ మామ్ పంజాబీ భాషలో అప్పూ చాచా అనేనా అను."

"నాకు పంజాబీ రాదు. అయినా నెగ్రూనే చాచా అనాలి, మా టీచర్ చెప్పింది."

"నెగ్రూ కాదు. నెహ్రూ అనాలి."

"లుక్ గ్రాండ్ మా, గాంధీలో 'గ' వుంది కదా! అలాగే నెగ్రూలోనూ 'జి' వుంది."

"అయితే 'నెజ్రూ' అను. 'జి' వుందిగా."

"ఇంగ్లీష్ ఈజ్ ఫన్నీ అని నువ్వే కదా చెప్పావు. ఇందులో 'జి'ని 'గ' అనే ప్రొనౌన్స్ చేయాలి."

"నీకిన్ని భాషలు నేర్పిన నన్ననాలి. సరే చెప్పు, ఏమిటి సంగతి?" అప్పూ ఏం చేసాడు?"

"మా మామ్‌కి నేనొకటే డాటర్ కదా. అలాగే నీకూ పప్పా ఒకటే సన్ వుండాలి. అప్పూ చాచాని కడుపులోకి ఎందుకు తెచ్చుకున్నావ్?"

"నాకు అదో సరదాలే. అందుకనీ. ఇంతకీ నీ ప్రాబ్లెం ఏమిటి?"

"నేను స్మాల్ గర్ల్‌గా వున్నప్పుడూ..."

"ఇప్పుడేమంత బిగ్ గర్ల్ అయిపోయావనీ?"

"మూడేళ్లున్నప్పుడు 'స్మాల్ గర్ల్' అంటారు. అయిదేళ్లున్నప్పుడు లిటిల్ గర్ల్ అంటారు. మామ్ ఫ్రెండ్సుతో నువ్వేగా అంటావు. మై లిటిల్ గ్రాండ్ డాటర్" అని.

"ఇంగ్లీషు డిక్షనరీ అంతా బట్టీ పట్టేసావు. సరే, ఏమయింది, స్మాల్ గర్ల్‌గా వున్నప్పుడు?"

"నాకు దివాలీ క్రేకర్స్ అంటే భయం కదా!"

"కాబోలు".

"అప్పుడు నువ్వు తలుపులన్నీ వేసేసి, నన్ను ల్యాప్‌లో పెట్టుకుని, చెవుల్లో దూది పెట్టి భయం పోగొట్టావు కదా!"

"ఏమో, నాకేం తెలుసు, నీకు భయం పోయిందని."

"అబ్బ, పోయింది. ఫోర్ యియర్స్ వున్నప్పుడు క్రేకర్స్ కూడా కాల్చాను."

"ఆ! కాల్చావులే మహా, ఆ స్నేక్ ప్యాకెట్లు!"

"సమ్‌థింగ్, కాల్చాను కదా. పప్పా బాంబ్స్ కాలిస్తే రూమ్‌లోంచి బయటకు కూడా వచ్చాను. చెవిలో దూది నేనే పెట్టుకున్నాను, తెల్సా?"

"చాలా స్పీడీ ప్రోగ్రెస్‌లే. నువ్వు బాంబ్ కాల్చే నాటికి నేను బతికుంటానో లేదో!"

"ఫిఫ్టీ యియర్స్ గ్రాండ్ మాలు బతికే వుంటారు. మా టీచరంది. "యూ హేవ్ ది యంగెస్ట్ గ్రాండ్ మదర్ ఇన్ ది క్లాస్' అని. ఓల్డు గ్రాండ్ మదర్స్, కర్ర పట్టుకుని వంగి నడుస్తారే, ఇలా..., వాళ్ళు చచ్చిపోతారు. నాట్ యూ!"

"ఓ అలాగా. సరే పాయింటుకి రా. ఈ డీవియేషన్ ఏమిటి, మధ్యలో."

"డీవియేషన్ అంటే?"

"సైడ్ ట్రాక్ అయిపోవడమన్న మాట."

"అంటే అనూ వాళ్ల "టిప్సీ' గొలుసు విడిపించేసుకుని సైడ్ ట్రాక్‌లోకి వెళ్లిపోవడమా, టు దూ సుస్సూ?"

"ఏదో అలాంటిదే. సరే. చెప్పు మరి, అప్పూ ఏం చేసాడు?"

"ఐ డోంట్ లైక్ హిమ్."

"ఏం? మొన్నే కదా నీ బర్త్ డే కి మంచి ఫ్రాక్ కొనిచ్చాడూ?"

"ఫ్రాక్స్ గిఫ్టు కావుట. మామ్ చెప్పింది."

"పోన్లే. నువ్వు బెంగుళూరు వెళ్లినపుడు బార్బీ డాల్ సెట్టంతా కొనిచ్చాడుగా, ఇల్లుతో సహా?"

"ఐ స్టిల్ డోంట్ లైక్ హిమ్."

"ఏం?"

"హీ ఈజ్ వయొలెంట్. హీ బీట్స్ మీ."

"ఎప్పుడే? వెధవబద్ధాలూ నువ్వూనూ. అసలు వాడికి ఆరు ఆమడల దూరంలో తప్పు ఎప్పుడైనా

నిలబడ్డావా, కొట్టడానికి అందడానికీ?"

"కళ్లజోడు పెట్టుకుంటాడు."

"సో?"

"నాకు కళ్లజోడు పెట్టుకున్న వాళ్లంటే భయంట. మామ్ చెప్పింది."

"మీ మామ్ ఆ ఓప్రా విన్ ఫ్రీ షోలు చూడ్డం తగ్గిస్తే బాగుండును. ఎక్కడ లేని సైకాలజీలూ తీసుకొస్తుంది, నీ ఒక్కదాని పెంపకంలోకీ, సరే, కళ్లజోడు తీసెయ్యమంటాలే, నీ దగ్గరకొచ్చినప్పుడు."

"ఐ విల్ స్టిల్ బీ స్కేర్‌డ్ ఆఫ్ హిమ్."

"దట్స్ నాట్ మై ప్రాబ్లమ్. సరే కానీ, మీ మామ్‌తో చెప్పు, రేపు పది గంటలకి కారు ఎయిర్ పోర్ట్‌కి పంపమని."

"ఎవరొస్తున్నారు? పప్పా ఇక్కడే వున్నాడుగా?"

"బెంగుళూరు నుంచి అప్పూ చాచా వస్తున్నాడు."

"వై?"

"మనందరినీ చూడ్డానికి వస్తున్నాడు."

"నీ ఇంట్లోనే వుంటాడా?"

"అఫ్‌కోర్స్."

"హోటల్లో వుండమను."

"వుండమనను. నా దగ్గరే వుంటాడు."

"మరి నేనెలాగ రాను?"

"డోంట్ కమ్."

"ఫారెవర్?"

"ఫారెవర్ కాదు. జస్ట్ ఫోర్ త్రీ డేస్."

"నీకంటే రెండు కొడుకులున్నా. నాకు నువ్వు ఒకటే గ్రాండ్ మావి. రావద్దని ఎలా చెపుతున్నావు?"

"నిన్ను డిప్లొమాట్‌గా ఇండియన్ ఎంబసీ తరఫున పంపాలే."

"నాకు బిల్ క్లింటన్ తెలుసు. ఐ కెన్ టాక్ టు హిమ్."

"కానీ అప్పూ చాచా అంటే భయం. ఏం చేయమంటావ్?"

"ఫిష్ వండుతావా? నాకిష్టం లేదు. ఐఏమ్ ఎ వెజిటేరియన్."

"వండాలి మరి. వాడు సగం బెంగాలీ కదా?"

## మట్టి

మట్టికి జీవం లేదంటే ఎలా!?
రాలిన విత్తును సైతం తన గుండెలో నాటి
నవజీవన సత్తువను తోడిచ్చి,
మొక్కను చేసి, మన మధ్య నిలుపుతుంది
ఒదిగిపోకుండా వ్రేళ్ళను
తన మేని అణువులతో బంధించి,
చెట్టుగ మార్చి,
చల్లని నీడల వసంతాన్ని కురిపిస్తుంది.
అమ్మతనాన్ని ఋజువు చేస్తుంది.
మట్టికి జీవం లేదంటే ఎలా!?

భవిష్యత్తు దోపిడీకి గురైనప్పుడు
కష్టాల్ని తల్చుకుని కార్చిన కన్నీళ్ళు
వరదై రొద చేయకుండా,
తనలోకి ఇంకించుకునేది ఈ మట్టేగా!
మన అడుగులకి ఆలంబన ఇది.
నిలిచేందుకు, నడిచేందుకు
వేదిక అయింది కూడా ఈ మట్టేగా!
మట్టికి జీవం లేదంటే ఎలా!?

బతుకు నిండా స్వార్థం పండి,
పాపాలు, మేనిపై పుళ్ళై మొలిచినా సరే,
ఊపిరాడక, దీపం ఆరిపోయినప్పుడు
శరీరాన్ని ఐక్యం చేసుకునేది ఈ మట్టేగా!
తొలకరి వాన, చినుకై రాలినప్పుడు
భూమి పొరల్లో దాగిన సహజ వాసనని
గుప్పుమని వెదజల్లి,
అమ్మని తలపింపజేసేది ఈ మట్టేగా!
మట్టికి జీవం లేదంటే ఎలా!?

దురాక్రమణల్ని జైత్రయాత్రలుగా
రక్తాక్షరాలతో లిఖించిన వారసత్వం,
చరిత్ర పుటల్లో సాక్ష్యంగా నిలిచినప్పుడు-
తలపుల్ని కుదిపేది ఈ మట్టేగా!
దినచర్యలో ప్రతి నిముషం వెలగాలని,
గుండెను తవ్వి, సంపదను వెలికితీసి,
ఆ గుట్టల్లో కరిగిపోతున్నది ఈ మట్టేగా!
మట్టికి జీవం లేదంటే ఎలా!?
మట్టిని చూసైనా జీవించడం నేర్చుకోవాలి
మనిషితనాన్ని నిలబెట్టుకోవాలి.

*-యస్. ఆర్. పృథ్వి*

"నేను రాకపోతే ఓంట్ యూ మిస్ మీ?"

"బిజీగా వుంటాను. బిల్డింగ్‌లో పిల్లలకి అప్పా పార్టీ ఇస్తున్నాడు. మిస్ అవడానికి టైముండదు."

"సౌమ్య కూడా వస్తుందా?"

"ఆ."

"సౌమ్య నా ఫ్రెండ్. ఎలా వస్తుంది?"

"దానికి పాపం లాయల్టీ అంటే తెలియదులే. వికాస్ కూడా వస్తాడు."

"ఐ డోంట్ లైక్ వికాస్. హీ ఈజ్ వయొలెంట్."

"అన్నిటికీ ఈ వయొలెన్స్ ఏమిటే తల్లీ. అయినా నువ్వు రావుగా. ఎవరొస్తే నీకెందుకు?"

"పార్టీలో ఏం పెడతావు?"

"ఐస్ క్రీం, చిప్స్."

"అంకుల్ చిప్సా?"

"యా!"

"గేమ్స్ కూడా వుంటాయా?"

"వుండవా మరి! అప్పాచాచూ డ్రాయింగ్ కాంపిటీషను పెడ్తున్నాడు. ప్రైజులిస్తాం."

"నాకే వస్తుంది ప్రైజ్. నేనే డ్రాయింగ్ బాగా చేస్తా."

"యూ వోంట్ బీ దేర్?"

"అయితే నన్ను పిలవ్వా?"

"అప్పా అంటే నీకు భయం. ఎలా?"

## పసిహాయు

పసి పాపల నవ్వులు
వెన్నెల వెలుగులు
పసిపాపల మాటలు
చిలక పలుకులు
పసిపాపల ఆటలు
మబ్బుల పరుగులు
పసిపాపల మనసులు
శాంతి నివాసాలు

*-కాళహస్తి వెంకటశేషగిరిరావు*

"ఐ ఏమ్ నాట్ స్కేర్డ్ ఆఫ్ హిమ్."

"అలాగే అంటావు. తీరా దగ్గరకొచ్చేసరికి పెద్ద గోల చేసేస్తావు."

"సౌమ్యని కారులో మా యింటికి తీస్కెళ్లిపోతా!"

"శైలజా ఆంటీ ఓంట్ లెట్ యూ."

"షీ ఓంట్?"

"ఊహు."

"నీ పార్టీకి పిలవకపోయినా రావచ్చా?"

"రావచ్చు. కానీ మదర్స్‌ని తీసుకు రాకూడదు."

"మామ్ డ్రాప్ చేసి వెళ్లిపోవాలా?"

"దట్సిట్."

"సరే. కార్డ్‌లెస్ తీసుకోనా?"

"ఎందుకూ?"

"అప్పా చాచూకి ఫోన్ చెయ్యాలి."

"వాట్ ఫర్?"

"బికాస్ గ్రాండ్ మా, నాకు అప్పా చాచూ అంటే భయం లేదు. ఐ వాంట్ టు టాక్ టు హిమ్. దట్సిట్!"

◇◇◇

"అప్పా చాచూ!"

"యెస్?"

"సౌమ్య నాకన్నా డ్రాయింగ్ బాగా వేసింది కదా? నాకెందుకు ప్రైజిచ్చావు?"

"సౌమ్య బొమ్మలో గాంధీజీకి వెయ్యాల్సిన కళ్లజోడు నెగ్రూకి వేసేసింది. అందుకని దానికివ్వ లేదు. రాంగ్ డ్రాయింగ్."

"హి, హి, హీ, నెగ్రూ కాదు, నెహ్రూ అనాలి. నాకెందుకిచ్చావ్ ప్రైజ్?"

"నువ్వు నా పోర్ట్రెయిట్‌లో నాకు కళ్లజోడు వేసావుగా! అందుకూ!"

"అప్పా చాచూ!"

"ఊ."

"నీ కళ్ల జోడిదిగో, పెట్టేసుకో. జూకెళ్లాలి. ఆరంగ్ ఉటాన్‌ని ఎలా చూస్తావు, లేకపోతే?" ■

Edited, Printed and published by Anil Inaganti for Monica Publications, 79B, Journalists Colony, Jubilee Hills, Hyderabad - 500 033. E-mail: patrika@hotmail.com. Printed at Dharani Printers, 6-3-985, Yousuf Building, Khairatabad, Hyderabad - 500 004.